క్లుప్తంగా

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

బీబీనగర్: మండలంలోని అన్నంపట్ల గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సోమవారం కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెస్మెంట్, లెంటల్, స్లాబ్ లెవల్ దశలోకి నిర్మాణాలు జరిగిన వెంటనే హౌసింగ్ ఏఈలు 24గంటల్లో ఫోటో క్యాప్చర్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంటి నిర్మాణాల ఖర్చులు, మెటీరీయల్ కొనుగోళ్ల, బిల్లుల మంజూరు వివరాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు మంజూరయ్యేలా చూడాలన్నారు. ఆయన వెంట పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీర్లకు ఉజ్వల భవిష్యత్

భూదాన్‌పోచంపల్లి : వినూత్నంగా ఆలోచించి నిత్య ప్రయోగాలు చేసే ఇంజనీర్లకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుబ్బారావు అన్నారు. సోమవారం కళాశాలలో ప్రముఖ ఇంజనీర్, భారతరత్న మోక్షగుండం విశ్వేరయ్య జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రాజెక్ట్ ఎక్స్‌పో, క్విజ్‌పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి నగదు పురస్కారాలతో పాటు మెరిట్ సర్టిఫికేట్లను అందజేశారు. ఇంజనీరింగ్ విద్యార్థులు మోక్షగుండం విశ్వేరయ్యను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

భువనగిరి: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. సోమవారం పట్టణంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయ న పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎర్ర జాన్సన్,శ్రీను, పెంటయ్య, వెంకటయ్య, మల్లికార్జున్, రాజు, యాదగిరి పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేయాలి

భువనగిరిటౌన్ : ఎస్టీ, ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ హనుమంతురావు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, ఈర్ల రాహుల్, దరావత్ జగన్ నాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

భువనగిరి : నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో సోమవారం జరిగిన యూనవర్సిటీ స్నాతకోత్సవంలో యూనివర్సిటీ టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్ అందజేశారు. పట్టణంలోని జాగృతి డిగ్రీ కళాశాలకు చెందిన హరిక (ఎంకాం), భవానీ, (బీబీఏ), ఎన్ రమ్యశ్రీ (బీబీఏ), యామిని (బీకాం) విభాగంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదగా గోల్డ్‌మెడల్స్ అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి సూర్య నారాయణరెడ్డి గోల్డ్‌మెడల్స్ అందుకున్న విద్యార్థులను అభినందించారు.

వర్కింగ్ జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న జర్నలిస్టులు

భువనగిరిటౌన్ : వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కమిటీ జిల్లా అధ్యక్షుడు యంబ నర్సింహులు ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు సోమవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ కుమార్ మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో ఉన్న జర్నలిస్టులకు రెండో విడుత ఇందిరమ్మ జాబితాలో ఇళ్లలో మంజూరు చేస్తానన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త భట్టు రామచంద్రయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, కందుకూరి సోమయ్య, పాశం నవీన్, పత్తిపాటి ఆనంద్, ఆరె కుమార్, ఎండీ జమాలోద్దీన్, బొడిగిది లిప్, సతీష్, ముద్దం ఉదయ్‌రెడ్డి, మెరుగు అనిల్, ఎండీ జాకీర్,శత్రునాయక్,కనక బాలకష్ణ, బొల్లేపల్లి కిషన్‌పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ నాయకులు, ఏఎన్ఎంలు ధర్నా నిర్వహించారు. ఎస్‌సీడీ ప్రోగ్రాంలో ఏఎన్ఎం ఆన్‌లైన్ లో సర్వేలు చేయాలని ప్రభుత్వం ఒత్తిడి చేయడం సరైంది కాదన్నారు. వెంటనే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి మల్లేశం, యూనియన్ జిల్లా కార్యదర్శి పుష్పలత, నాయకులు సీహెచ్ శ్రీను, గౌసియా బేగం, కవిత, పరిధా, సునంద ,అలేఖ్య ,జయలక్ష్మి,వెంకటరమణ , శ్రీవాణి, పద్మావతి, ప్రశాంతి, మైమునా ఉన్నారు.

పొద్దంతా పడిగాపులు

మోత్కూరు, రాజాపేట: రైతులను యూరియా కష్టాలు వీడటం లేదు. సొసైటీలకు సరిపడా స్టాక్ రాకపోవడంతో పనులు వదులుకొని పంపిణీ కేంద్రాల వద్ద పొద్దంతా పడిగాపులు కాయాల్సి వస్తుంది. సోమవారం మోత్కూరులోని నాగార్జున రైతు సేవా సహకార సంఘానికి యూరియా వచ్చిందన్న విషయం తెలుసుకొని రైతులు భారీగా తరలివచ్చారు. 444 బస్తాల లోడు రాగా 224 మందికి పంపిణీ చేసినట్లు ఏఓ కీర్తి తెలిపారు. అదే విధంగా రాజాపేట పీఏసీఎస్‌కు ఉదయం 6 గంటలకే రైతులు చేరుకున్నారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు, ఆధార్ కార్డులను లైన్‌లో ఉంచి ఆరు గంటల పాటు నిరీక్షించారు. ఆ తరువాత పీఏసీఎస్ సిబ్బంది టోకెన్లు జారీ చేసి, సీరియల్ ప్రకారం యూరియా పంపిణీ చేశారు.



మోత్కూరు సహకార సంఘానికి తరలివచ్చిన రైతులు



రాజాపేట పీఏసీఎస్ వద్ద పాస్ పుస్తకాలను లైన్‌లో పెట్టిన రైతులు

భువనగిరిని అభివృద్ధి చేస్తా

భువనగిరిటౌన్ : భువనగిరిని అన్నిరంగా ల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో కమర్షియల్ భవన యజమానులు సెల్లార్ పార్కింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవన యజమానులు సెల్లార్‌లో వాణిజ్య దుకాణం దారులకు కిరాయికి ఇస్తున్నట్లు దృష్టికి వచ్చిందన్నారు. భువనగిరి నుంచి గజ్వేల్ వెళ్లే జాతీయ రహదారి 70 కిలోమీటర్లు వరకు రోడ్డు మరమ్మతు పనులకు రూ. 7 కోట్లు నిధులు మంజూరైనట్లు తెలిపారు. భువనగిరి పట్టణంలోని జగదేవ్ పూర్ బ్రిడ్జి మరమ్మతులకు రూ. 76 లక్షలు మంజూరయ్యాయని పేర్కొన్నరాఉ. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, ట్రాఫిక్ ఎసిపి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, నేషనల్ హైవే డీఈ, అధికారులు పాల్గొన్నారు.

చేయూత పింఛన్లు పెంచాలి

భువనగిరి : చేయూత పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. వికలాంగులు, వృద్ధులు, వితంతవులకు ఇచ్చే పెన్షన్‌ను రూ. 2వేల నుంచి రూ. 4వేలకు, వికలాంగులకు రూ. 4వేల నుంచి రూ. 6వేలకు పెంచాలన్నారు. కండర క్షీణత ఉన్న వారికి రూ. 15వేలు చెల్లించాలన్నారు. అనంతరం తహసీల్దార్ అంజిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు దుబ్బ రామకృష్ణ, దరణి కోట నర్సింహ, కోట ఉపేందర్, సాయి, రోశమ్మ, పద్మ, శ్రీలత, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : చేయూత పింఛన్లు పెంచాలని కోరుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి, మాదిగ రిజర్వేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ దశరథకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దుబ్బ దానయ్య మాదిగ, పల్లెర్ల రాం చెంద్రమ్ మాదిగ, శ్రీరాములు మాదిగ, సుధాకర్ మాదిగ, బజార్, కృష్ణమూర్తి, గోరయ్య, అంజయ్య, బన్నీ, రాఖీ, చరణ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : చేయూత పింఛన్లు పెంచాలని కోరుతూ ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ సందెల శ్రీనివాస్, వీహెచ్‌పీఎస్ మండల ఇన్‌చార్జ్ మల్యాల మధు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాంకుంట్ల బస్వయ్య, వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు ఏర్పుల శివయ్య, మాజీ సర్పంచులు యాకరి రేణుక నర్సింగ్‌రావు, శాపాక భిక్షపతి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కోతులారం యాదగిరి, మీసాల నర్సింహ, రాములు, అనిల్‌కుమార్, కొడిసెల వెంకటేశ్, రాములు, ఎల్లయ్య పాల్గొన్నారు.

బొమ్మలరామారం: చేయూత పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు నూతనంగా పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ నాయకులు మంచాల జంగయ్య,మాందాల రామస్వామి , గంగుల బాల్‌రాజ్, ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు మైలారం జంగయ్య, పిట్టల నాగమణి, మల్లేష్, సాయి కిరణ్, విఘ్నేష్, పుల్లయ్య, పర్రె వెంకటేష్, బొర్ర నర్సింహ, జహంగీర్, నర్సింహ, రమేష్, సుదర్శన్, రాజు, కుమార్,బాల్‌రాజు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

బీబీనగర్: దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలే చేయాల డిమాండ్ చేస్తూ సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు, నర్సింగరావు, లాలయ్య, కొండల్, నవీన్, మహేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

రాజాపేట : దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ఇన్‌చార్జ్ మహేష్ అన్నారు. సోమవారం వీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి, నాయకులు ఎర్రగుంట ప్రభాకర్, కర్ణాకర్, రమేష్, ప్రభాకర్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



మోటకొండూర్ : తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మోటకొండూర్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్‌లు బిర్రు మహేందర్, నల్ల చంద్రస్వామి అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆడెపు శ్రీనివాస్, గోసంగి పరమేష్, గంధమల్ల మధు, చిటికెల ఉప్పలయ్య, గంధమల్ల శ్రీను, గంధమల్ల పాండు, బొడ్డుపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : చేయూత పింఛన్లు పెంచాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సూరారం రాజు అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు బాలెంట నరేష్, రవి, బాలెంల పరుశురాములు ,పనుమటి సైదులు, చిన్నపాక వెంకటయ్య పాల్గొన్నారు.

గుండాల : దివ్యాంగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట దివ్యాంగులు ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ నీలిమకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్, ఎస్.రమేష్, డి.మధు, బి.రాజు, సీ.హెచ్.లక్ష్మినర్సు, ప్రమోద్, సోమయ్య, లక్ష్మి, రాములు, రామయ్య, సోమక్క, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

సాగు నీరందించడమే లక్ష్యం : ప్రభుత్వ విప్

ఆలేరురూరల్ : రైతాంగానికి సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం ఆలేరు మండలం కందిగడ్డ తండా గ్రామ శివారులోని దేవాదుల సాగునీటి కాలువ పనులను అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఆలేరు ప్రాంతాన్ని ఎడారిగా మార్చారని విమర్శించారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తయితే మందనపల్లి, సాయిగుడెం, టుంగుటూరు, శారాజీపేట, కొల్లూరు, గ్రామాలు చెరువులు నిండుతాయన్నారు. కాలువ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ కృష్ణారెడ్డి జనగాం టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్యరెడ్డి, ఎజాజ్, వెంకటేశ్వరరాజు, నీలం పద్మ, ఆరె ప్రశాంత్, తుంగ కుమార్, సాగర్‌రెడ్డి, స్వామి, నవీన్, సురేష్, శ్రీకాంత్, అనీత, ఆంజనేయులు పాల్గొన్నారు.



కాలువ పనులు ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

సాయుధ పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి



రాజాపేట : రేణికుంటలో చింతలపురి రాంరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రాజాపేట : తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తాకల్లో చేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని రేణికుంటలో చింతలపురి రామిరెడ్డి, కుర్రారంలో పాశం రామిరెడ్డి, బొందుగుల నారాయణరెడ్డి స్మారక స్థూపాలకు నివాళులర్పించారు. కార్యక్రమాల్లో జిల్లా సహాయ కార్యదర్శి బోలగోని సత్యనారాయణ, కార్యవర్గ సభ్యుడు చిగుళ్ల లింగం, మండల నాయకులు ఇంజ హేమలత, పోచయ్య, ఒగ్గు కర్ణాకర్, మూల హరినాథ్, సత్తయ్య, బాలనర్సయ్య, లక్ష్మీపతి, రాజయ్య, గణేష్, ఐలయ్య, మల్లేశం, ఉప్పల్‌రెడ్డి, అంజయ్య, రాజు పాల్గొన్నారు.

సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

భువనగిరి : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. సోమవారం మండలంలోని నందనం గ్రామంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధపోరాట యోధుడు కొల్లూరి పోచయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మాజీ కార్యదర్శి బోల్లేపల్లి కుమార్, కార్యదర్శివర్గ సభ్యులు మల్లేశం, శ్రీనివాస్‌గౌడ్, అంజిరెడ్డి, యాదగిరి, సిద్ధిరాజు, రా ములమ్మ, పాల్, భూపాల్‌రెడ్డి, పెంటయ్య, భిక్షపతి, నాగరాజు, భాగ్యలక్ష్మీ, కిష్టమ్మ, పద్మ పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

మోత్కూరు : తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. సోమవారం మండలంలోని పాలడుగు గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఎం మండల నాయకులు దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపెల్లి గంగయ్య, వెండి యాదగిరి, సోమరాజు, లక్ష్మ ణ్, సైదులు, శ్రీరాములు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలేరు మండలంలోని కొల్లూరు, మంతపురి, బహదూర్‌పేట, గ్రామాల్లోని కట్కూరి రామచంద్రారెడ్డి, సుశీల, ఆకవరం యాదగిరెడ్డిల స్థూపాలకు సీపీఐ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, చౌడబోయిన కనకయ్య, తెడ్డు ఆంజనేయులు, ఐలయ్య, దానయ్య, మైసయ్య, ఉదయ, చంద్రయ్య, నర్సయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1988–89 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రముఖ కార్టునిస్ట్ చిలువేరు మృత్యుంజయ్య, మాజీ వైస్ ఎంపీపీ కందాడి సుధాకర్‌రెడ్డి, పి. దశరథ, కె. బ్రహ్మచారి, రచ్చ వెంకటేష్, డబ్బీకార్ కాశీనాథ్, సాహెశ్, చింతల అశోక్, భారత రఘు, సుబ్రమణ్యం, సార మహేందర్, పాండు, సత్యనారాయణ, రజని, ధనలక్ష్మి, పార్వతి, తడక దామోదర్, సురేశ్, దోర్నాల మధు, ప్రవీణ్, మాచర్ల కృష్ణానందం తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

యాదగిరిగుట్ట : ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ జూపల్లి దీపిక అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడంతో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోలేక పోతున్నారని అన్నారు. అనంతరం ఏబీవీపీ, విద్యార్థులతో సీఐ భాస్కర్ మాట్లాడి, రాసారోకోను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరవింద్, పట్టణ కార్యదర్శి గడ్డమీది కార్తీక్, ఉపాధ్యక్షుడు అఖిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

అలైన్‌మెంట్ మార్చాలని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న రైతులు

సంస్థాన్ నారాయణపురం : రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తూ మండలానికి చెందిన భూ నిర్వాసితులు సోమవారం చౌటుప్పల్ – నల్లగొండ ప్రధాన రహదారిపై దేవిరెడ్డిబంగ్లా వద్ద రాస్తారోకో ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఓఆర్‌ఆర్‌కు 40కిలోమీటర్ల దూరంలో రీజనల్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసు కోవాలని కోరారు. అలైన్‌మెంట్ మార్చే వరకు ఉద్యమం కొనసాగిస్తామన్నారుఏ. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు, రైతులు దొంతగోని పెద్దులు, నెల్లింకంటి రాములు, అంజయ్య, దోనూరి నర్సిరెడ్డి, భగవంతయ్య, ఈదుల అనిల్, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

భువనగిరిటౌన్ : రజక వృత్తిదారులకు ఇచ్చిన హామీ ల అమలులో ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎదునూరి మాధార్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ ఉచిత విద్యుత్ బకాయి బిల్లును వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు అవనగంటి స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు వడ్డేమాన్ బాలరాజ్, రవి , సతీష్, బాతరాజ్ యాదయ్య, ఎలిమినేటి నగేష్, మురళీకృష్ణ, శ్రీనివాస్ ,పొన్నఉప్పలయ్య, రమేష్ , లింగస్వామి, గరిసే నరసింహ ,పహాడాల భిక్షపతి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పాఠశాలలో క్షుద్ర పూజల కలకలం

రాజాపేట : మండలంలోని బొందుగుల ఉన్నత పాఠశాల ఆవరణలో క్షుద్ర పూజల ఆనవాళ్లు సోమవారం కలకలం రేపాయి. వివరాల ప్రకారం.. గ్రామంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ముగ్గు వేసి కుంకుమ, పసుపు, మామిడి ఆకులతో క్షుద్ర పూజలు చేసినట్లు కన్పించింది. దీంతో పాఠశాలకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనకు గురయ్యారు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు పాఠశాలకు వచ్చి పరిశీలించారు. క్షుద్ర పూజలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పలువురు గ్రామస్తులు డిమాండ్ చేశారు.

సంతకాల సేకరణ

మోత్కూరు : మోత్కూరును నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం కొత్త బస్టాండ్ ఆవరణలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మర్రి కమల్‌నాథ్, అవిశెట్టి నాగరాజు, కురుమేటి యాదయ్య, నవీన్, మచ్చగిరి, యాకు, శంకర్ పాల్గొన్నారు.

వసతులు కల్పించాలి

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల సముదాయంలో వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, శ్రీనివాస్, భిక్షపతి, పాండు, అరుణజ్యోతి, వరలక్ష్మి పాల్గొన్నారు.

ఎల్లంకి శ్రీనివాస్‌కు నివాళి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని అల్లందేవిచెర్వు గ్రామంలో సోమవారం మాజీ ఎంపీపీ, సీపీఐ నాయకుడు ఎల్లంకి శ్రీనివాస్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, పీఎస్ఎం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, పార్టీ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, దేశడి నరేందర్‌రెడ్డి,నరిసింహ, శంకరయ్య, పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ

మోత్కూరు : మోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో మోత్కూరు, ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు మండలాల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు సోమవారం పోషణ భీ.. పడాయి భీపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ పి.జ్యోత్స్న, జిల్లా కోఆర్డినేటర్ ఎండీ.రజాక్, సూపర్‌వైజర్లు జ్యోతి, వాణిశ్రీ, మధురమ్మ, యాకూపాషా, షమీమ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

భువనగిరిటౌన్ : మండలానికి చెందిన పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పంపిణీ చేశారు.

పద్మశాలీ అన్నసత్రం ఉపాధ్యక్షుడిగా భారత పురుషోత్తం

భూదాన్‌పోచంపల్లి : శ్రీశైలంలోని అఖిల భారత పద్మశాలి అన్నసత్రం ఉపాధ్యక్షుడిగా పోచంపల్లికి చెందిన మార్కండేశ్వరస్వామి మాజీ చైర్మన్ భారత పురుషోత్తం ఎన్నికయ్యారు. పురుషోత్తం అన్నసత్రం ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడంపై స్థానిక పద్మశాలి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

ఆలేరు: పట్టణంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఎం నాయకులు సోమవారం కాటమయ్యనగర్ కాలనీ వాసులతో కలిసి ఆలేరు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎక్బాల్, మొరిగాడి రమేష్,గనగాని మల్లేశం,ఐలి చంద్రకళ, మొరిగాడి స్వరూప పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

మోత్కూరు : ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు అని ఎంపీడీఓ బాలాజీ, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మోత్కూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో 9 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మినర్సింహ్మారెడ్డి, ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఎంపీవో పైళ్ల జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

రామన్నపేట : సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని మార్కెట్ వైస్ చైర్మెన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం విద్యా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్నినిర్వహించారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు. ఎంఈఓ గవ్వా జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ ఎ.రాములు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు స్వామి, శేఖర్, శేషాచారి, గెజిటెట్ హెడ్మాస్టర్లు విజయమాధవి, హనుమంతరావు, భవాని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు లింగాచారి, యాదగిరి, హరికిషన్, వెంకట్‌రెడ్డి, రహీం, అనిల్‌కుమార్, భిక్షమయ్య, రాములు సన్మానగ్రహీతలు విజయ్‌కుమార్, పిచ్చిరెడ్డి, మంగమ్మ, జ్యోతీ, భూపాల్, రేణుక, శ్రీనివాస్‌రెడ్డి, వరలక్ష్మీ, శ్రీలత, రామ్మోహన్, శివపార్వతి, భద్రయ్య పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో సోమవారం మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంఈఓ సబిత, ఎంపీడీఓ శంకరయ్య సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటాద్రి, రాజవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

మోత్కూరు : తెలంగాణ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆలేరులో జరిగిన జిల్లా స్థాయి సెలక్షన్స్‌లో మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ప్రేమ్‌కుమార్ అండర్–17 విభాగంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని మండల విద్యాధికారి తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి సోమవారం తెలిపారు. అదేవిధంగా వలిగొండ మండలం పులిగిల్లలో జరిగిన అండర్–14 విభాగంలో మోత్కూరు జట్టు ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. మోత్కూరు జడ్పీ పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థి ఎడ్ల రాఖేష్‌తో పాటు మోత్కూరుకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.యాదయ్య, వెంకటరమణ, రమేష్‌లు అభినందించారు.

ఆలేరురూరల్ : 35వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఆలేరు మండలం కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 4 విద్యార్థులు ఎంపికయ్యారని కొలనుపాక జెడ్పీస్కూల్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ సోమవా రం తెలిపారు. మండలానికి చెందిన ఎల్.దనుష్, ఆర్.మనోజ్ కుమార్, టి.కార్తీక్, బి. చందేశ్వర్‌లు ఎంపికై నట్లు తెలిపారు. అ ఈనెల 25 నుంచి 28వరకు నిజమాబాద్ జిల్లా ముప్కర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

శ్రీకృష్ణా జన్మాష్టమి వేడుకలు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం శ్రీకృష్ణాజన్మాష్టమిని వేడుకలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేసి ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కర్తలు కోట మల్లారెడ్డి, పుష్పలత, మాజీ సర్పంచ్ కోట అంజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పాక నర్సింహ పాల్గొన్నారు.

ముగిసిన వేలం

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలో గల శ్రీలింగబస్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం తల నీలాల వేలం నిర్వహించారు. గుంటూరు జిల్లా గుజాలకు చెందిన శ్రీరాంజాన్ రూ.10.26లక్షలకు దక్కించుకున్నారు. అలాగే కొబ్బరికాయలు, కిరాణం, టెంట్ హౌస్ దుకాణాల రూ.3. 76లక్షలకు వలిగొండ మండలం ఆరూర్‌కు చెందిన శ్రీకాంత్‌రెడ్డి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ నిఖిల్, ఈఓ నరేందర్‌రెడ్డి, చైర్మన్ బస్వయ్య పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ పదో తరగతిలో చరేందుకు అడ్మిష న్లు ప్రారంభమయ్యాయని పాఠశాల కోఆర్డినేటర్ కృష్ణయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.